క్లుప్తంగా

ముక్కంటి సేవలో..



ఆలయంలో స్వర్ణశ్రీ

శ్రీకాళహస్తి: శ్రీజ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శనివారం రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ శ్రీరామ సత్యనారాయణ సతీమణి స్వర్ణశ్రీ దర్శించుకున్నారు. ఆలయ దక్షిణ గోపురం వద్ద పాలమండలి చైర్మన్ అంజూరుతారకశ్రీనివాసులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామిఅమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ అధికారులు పాల్గొన్నారు.

డిజిటల్ తరగతులు విద్యార్థులకు వరం



విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న విజయలక్ష్మి

సత్యవేడు: డిజిటల్ తరగతుల ద్వారా విద్యార్థి మంచి పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబరు, సత్యవేడు జెడ్పీటీసీ పి.విజయలక్ష్మి అన్నారు. శనివారం బాలికల గురుకుల పాఠశాలను ఆమె తనిఖీ చేశారు. పాఠశాలలో డిజిటల్ తరగతులు నిర్వహించే గదులను పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బాలికల విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. డిజిటల్ తరగతులు పేద విద్యార్థులకు వరంలాం టివన్నారు. ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా డిజిటల్ క్లాసులకు హాజరు కావాలని సూచించారు. అనంతరం మధ్యాహ్నం భోజనం తనిఖీ చేశారు. విద్యార్థులతో కలసి భోజనం చేశారు. మెనూ ప్రకారం భోజనం వడ్డించడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ కె. ప్రసన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైభవంగా ఆండాళ్ తిరువాడిపుర ఉత్సవాలు



నారాయణవనం: శ్రీపద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ఆండాళ్ తిరువాడిపుర ఉత్సవాలు వైభవంగా ముగిశాయి. పది రోజుల పాటు ఉత్సవాలను నిర్వహించారు. ఉదయం నిత్యపూజా కార్యక్రమాలను పూర్తి చేశారు. ఆండాళ్ అమ్మవారికి అభిషేకపూజలు, అలంకరణలు చేశారు. తిరువాడిపుర ఉత్సవాల చివరి రోజు కావడంతో సాయంత్రం సర్వాంగ సుందరంగా ముస్తాబైన ఆండాళ్ సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామిని పల్లకిపై కొలువుదీర్చి గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఉత్సవర్లకు ఆస్థానం నిర్వహించి, ధూప దీప నైవేద్యాలను సమర్పించారు.

మేలు జరిగి ఉంటేనే ఆదరించండి



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

సత్యవేడు: గత టీడీపీ, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ పాలనలో తేడాను ప్రజలు గమనించి, మేలు జరిగినట్లు భావిస్తే మరోసారి పట్టం కట్టాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. శనివారం సచివాలయం-3 పరిధిలో రెండో విడత గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ఆయన ప్రజలతో మమేకమయ్యారు. పథకాల ద్వారా అందుకున్న లబ్ధిని వివరించి, సంక్షేమ బావుటా బుక్‌లెట్‌లను అందించారు. మూడవ సచివాలయ పరిధిలో 2,120 మంది వివిధ పథకాల ద్వారా రూ.11.67 కోట్లు లబ్ధి పొందారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, అర్హతే ప్రామాణికంగా అన్ని వర్గాల వారికి సంక్షేమ లబ్ధి అందుతోందని తెలిపారు. అద్భుతమైన పథకాల అమలుతో రాష్ట్రంలో జనరంజక పాలన కొనసాగుతోందని తెలిపారు. ప్రజలంతా జగనన్న వైపే ఉన్నారని, రానున్న ఎన్నికల్లో 175 స్థానాల్లో విజయం సాధించడం తథ్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పెరుగుతున్న ప్రజాదరణను ఓర్వలేక ప్రభుత్వంపై ఎల్లోమీడియాతో కలిసి చంద్రబాబు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు

సమస్యల పరిష్కారానికి ఆదేశాలు

గాంధీరోడ్డు, నేతాజీ రోడ్డులో మురుగు కాలువలు లేవని, సిమెంటు రోడ్డు దుస్థితికి చేరిందన్నారు. రోడ్డుకు ఇరువైపుల ప్లాట్‌ఫామ్‌లు ఆక్రమణలకు గురయ్యాయని, సత్యవేడుకు బైపాస్ రోడ్డు కావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు స్థానికులు విన్నవించారు. ప్రాధాన్యతా క్రమంలో సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఎంపీపీ వి.ప్రతిమ, జెడ్పీటీసీ సభ్యురాలు పి.విజయలక్ష్మీ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కె. సుశీల్‌కుమార్ రెడ్డి, మాస్టర్ స్కూల్ చైర్మన్ కె. చంద్రశేఖర్ రెడ్డి, సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏఎంసీ బాలాజీ రెడ్డి, వైస్ ఎంపీపీ పి.వెంకటరత్నం, సచివాలయ మండల కన్వీనర్ బి. సోమశేఖర్, కోఆప్షన్ సభ్యురాలు మస్తానీ, వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షుడు శ్యాంప్రసాద్ రెడ్డి, వైద్యశాల కమిటీ మెంబరు గోవిందస్వామి, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు మునికృష్ణయ్య, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎంఈఓ రవి, డీటీ రవిచంద్ర, ఈఓపీఆర్డీ మునిరవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సెమిస్టర్-2 పుస్తకాలు అందజేత

సత్యవేడు మండలంలోని కాళమనాయుడుపేట, నీళ్లతొట్టి కండ్రిగ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు సెమిస్టర్-2 పుస్తకాలను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శనివారం అందజేశారు. 1నుంచి 10 తరగతులకు సంబంధించిన సెమిస్టర్-2 పుస్తకాలను ప్రతి ప్రభుత్వ పాఠశాలకు చేర వేయాలన్నారు. ఈసందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మండలంలోని 4,870 మంది విద్యార్థులకు పుస్తకాలు అందించామన్నారు. ఇవే కాకుండా యూనిఫాం, బ్యాగు, డిక్షనరీ, షూ, బెల్టు , బ్యాగులు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 కె.రవి, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎంఈఓ-2 ఉషా, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, కోటీశ్వరం తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రదాత సీఎం జగనన్న



సంక్షేమ బావుటా బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

శ్రీకాళహస్తి: సంక్షేమ ప్రదాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తొట్టంబేడు-2 సచివాలయం పరిధిలోని సాయిబాబాగుడి, ఎల్ఐసీ కాలనీ, చిలకావారికండ్రిగ గ్రామాల్లో ఆయన పర్యటించారు. గ్రామస్తులు ఆయనకు క్రేన్ ద్వారా భారీ గజమాలతో ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రజలతో ఆయన మమేకమయ్యారు. పథకాల లబ్ధిని వివరిస్తూ సంక్షేమ బావుటా బుక్‌లెట్‌ను అందజేశారు. ఆయా గ్రామస్తులు విన్నవించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. గ్రామస్తులు మాట్లాడుతూ నవరత్నాల పథకాల ద్వారా తాము లబ్ధి అందుకున్నామని, గతంలోని ప్రభుత్వాలు ఇలా ఎప్పుడు పథకాలతో ఆదుకోలేదని సంతోషం వ్యక్తం చేశారు. మళ్లీ జగనన్నే సీఎం కావాలని కోరుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉన్నం నిర్మల, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వాసునాయుడు, చంద్రయ్య నాయుడు, రమణయ్యనాయుడు, సర్పంచ్ ఉబ్బయ్య, బోర్డు సభ్యులు భాస్కర్, ఎంపీటీసీ సభ్యుడు కన్నలి భాస్కర్‌రెడ్డి, చెంగల్‌రాయులు, అద్దంకి డాంగే తదితరులు పాల్గొన్నారు.

బీఎల్‌ఓల సర్వేలో పాల్గొనండి

పిచ్చాటూరు: పక్కా ఓటర్ల జాబితా తయారీ కసరత్తులో భాగంగా గ్రామాల్లో బీఎల్‌ఓ ఇంటింటి సర్వేలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తెలిపారు. శనివారం సాయంత్రం పిచ్చాటూరులో విలేకరులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఎల్‌ఓల ఇంటింటి సర్వే ఆగస్టు 20 వరకు జరుగుతుందన్నారు. ఈ సర్వే ద్వారా 18 ఏళ్లు నిండిన వారితో ఓటు హక్కుకు దరఖాస్తు చేయించడం, గ్రామాల్లో లేని వారి (మరణించినవారు, శాశ్వతంగా గ్రామాల్లో లేనివారు, పెళ్లై వేరే ఊరికి వెళ్లిన వారు) పేర్లను జాబితా నుంచి తొలగిస్తారన్నారు. అలాగే ఓటరు జాబితాలో సవరణలు చేస్తారని ఎమ్మెల్యే వివరించారు. ఈ క్రమంలో బీఎల్‌ఓలతో వెళ్లి పక్కా ఓటరు జాబితా తయారీకి సహకరించాలని తెలిపారు. సత్యవేడు నియోజకవర్గంలోని 7 మండలాల పార్టీ కన్వీనర్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీ సభ్యులు, ఇతర ముఖ్య నాయకులు సర్వేలో పార్టీ శ్రేణులు పాల్గొనేలా చైతన్య పరచాలని కోరారు.

ముందస్తుగా సెమిస్టర్-2 పాఠ్య పుస్తకాలు పంపిణీ



పిచ్చాటూరులో పుస్తకాల పంపిణీ



నారాయణవనంలో..



ఏర్పేడు : పాతవీరాపురంలో పుస్తకాలు అందుకున్న విద్యార్థులు

పిచ్చాటూరు: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సెమిస్టర్-2 పాఠ్య పుస్తకాలను సర్పంచ్ కేజీ రోస్ రెడ్డి శనివారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం నాడు-నేడు పథకం ద్వారా కోట్లు వెచ్చించి సర్కారు బడులను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దిందన్నారు. పాఠశాల పేరెంట్ కమిటీ చైర్మన్ యాగస్ రెడ్డి, ఎంఈఓలు హేమమాలినీ, యుగంధర్ రాజు, ఇన్చార్జి హెచ్‌ఎం రుద్రమూర్తి, టీచర్లు పాల్గొన్నారు.

నారాయణవనం: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సెమిస్టర్-2 పాఠ్యపుస్తకాల పంపిణీని ఎంపీపీ దివాకర్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. నారాయణవనం తమిళ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు పుస్తకాలను అందజేసిన ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు. బడులను అభివృద్ధి పరచి, ఆంగ్ల మీడియంతో పాటు డిజిటల్ బోధనకు శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. హాజరు శాతాన్ని పెంచడానికి అమ్మఒడి, పౌష్టికాహారం, యూనిఫారం, విద్యాకానుక కిట్లను ప్రభుత్వం అందిస్తోందని అన్నారు. ఎంఈవో ప్రభాకర్ రాజు మాట్లాడుతూ మండలంలోని 46 ప్రభుత్వ పాఠశాలల్లో 9,910 మంది విద్యార్థులకు సెమిస్టర్-2 పాఠ్యపుస్తకాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఎంపీడీవో గుణశేఖర్, చిన్న దొర్రై, మోహన్, దొరైరాజ్ పాల్గొన్నారు.

ఏర్పేడు మండలంలో..

ఏర్పేడు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం విద్యార్థులకు సెమిస్టర్ పాఠ్య పుస్తకాల పంపిణీ జరిగింది. మండలంలో 65 ప్రాథమిక, ప్రాథమికోన్నత, 7 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉండగా, 4,865 మంది విద్యార్థులు ఉన్నారు. వీరికి రెండో సెమిస్టర్ పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. పాతవీరాపురంలో ఎంఈఓ-2 దయాకర్, బండారుపల్లె జెడ్పీ హైస్కూల్‌లో హెచ్‌ఎం నిర్మల్ కుమార్, ఎండీపుత్తూరులో సర్పంచ్ మోహనప్రియ ఆధ్వర్యంలో పాఠ్యపుస్తకాలు అందజేశారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేడుకగా ద్రౌపదీదేవి గ్రామోత్సవం



ఊరేగింపులో విశేషాలంకరణలో అమ్మవారు

పిచ్చాటూరు: పిచ్చాటూరు శ్రీధర్మరాజులస్వామి ఆలయ తిరునాళ్లలో భాగంగా రెండవ రోజు శనివారం సాయంత్రం శ్రీద్రౌపదీదేవి అమ్మవారి ఊరేగింపు వైభవంగా జరిగింది. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో మహా భారతం హరికథా గానం జరిగింది. సాయంత్రం శ్రీద్రౌపదీ అమ్మవారి ఉత్సవమూర్తికి ప్రత్యేక అభిషేకపూజలు, అలంకరణలు చేశారు. అనంతరం ట్రాక్టర్ కొలువుదీర్చి పురవీధుల్లో ఊరేగించారు. మంగళవాయిద్యాలు, డప్పుల మోతలు, బాణా సంచా పేలుళ్ల శబ్దాల నడుమ ఊరేగింపు నయనానందకరంగా సాగింది. అమ్మవారికి కొబ్బరికాయలు కొట్టి, కర్పూర హారతులతో భక్తులు నీరాజనాలు పలికారు. కంకణం ధరించిన దీక్షాపరులు అమ్మవారి సేవలో తరించారు. ఏర్పాట్లను సర్పంచ్ కేజీ రోస్ రెడ్డి, గ్రామ పెద్దలు పర్యవేక్షించారు. ఆదివారం సాయంత్రం భీమ, బకాసుర యుద్ధం, బకాసుర వధ ఘట్టం నిర్వహించనున్నట్లు సర్పంచ్ వెల్లడించారు. రాత్రి భీమసేనుడి ఉత్సవమూర్తి ఊరేగింపు ఉంటుందని ఆయన తెలిపారు.

కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ చక్కటి వేదిక



బాధితులకు బీమా చెక్కును అందజేస్తున్న న్యాయమూర్తి అన్వర్ బాషా

శ్రీకాళహస్తి: రాజీ మార్గమే రాజమార్గంగా కక్షిదారులు కేసులను పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ చక్కటి వేదికని అడిషనల్ జిల్లా జడ్జి అన్వర్‌బాషా తెలిపారు. పట్టణంలోని జిల్లా అడిషనల్ కోర్టు ఆవరణలో మొదటిసారి ప్రత్యేక జాతీయ లోక్‌అదాలత్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 12వ జిల్లా అడిషనల్ కోర్టు జడ్జి అన్వర్‌బాషా, సీనియర్ సివిల్ జడ్జి బేబీరాణి ఆధ్వర్యంలో లోక్ అదాలత్‌ను నిర్వహించారు. ఇందులో భాగంగా ఎంఈవోపీ కేసులను పరిష్కరించారు. రూ.97 లక్షలు నగదు రికవరీ చేశారు. అందులో భాగంగా ఒక్క స్టేట్‌బ్యాంకు ఇన్సురెన్స్ కంపెనీ వారు రూ.84లక్షలు ఇన్సూరెన్స్ రికవరీ నగదును కక్షిదారులకు న్యాయమూర్తి అందజేశారు. అనంతరం న్యాయమూర్తి అన్వర్ బాషా మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గంగా కేసులను కక్షిదారులు పరిష్కరించుకోవాలన్నారు. లోక్ అదాలత్ తీర్పులకు అప్పీల్ ఉండదని తెలిపారు.లోక్ అదాలత్ మెంబర్ రాజేశ్వరరావు, తిరుపతి, శ్రీకాళహస్తి న్యాయవాదులు, బ్యాంకు అధికారులు, పారా లీగల్ వాలంటీర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

మణిపూర్ హత్యాకాండ మోదీ పాపమే



సమావేశంలో మాట్లాడుతున్న పాస్టర్స్

శ్రీకాళహస్తి: మణిపూర్ రాష్ట్రంలో మైనారిటీలపై జరుగుతున్న హింస, హత్యాకాండ పాపం ప్రధాని నరేంద్రమోదీదేనని శ్రీకాళహస్తి పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం శ్రీకాళహస్తి పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు సుందరరాజు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్య వచ్చి 75 సంవత్సరాలు అవుతున్నా మైనారిటీలకు ఇంకా స్వాతంత్ర్యం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్‌లో కుకీలు, మైతేయి తెగల మధ్య అల్లర్లు చెలరేగి రెండు నెలలు గడుస్తున్నా.. ఎంతోమంది అమాయకులను ప్రాణాలు కోల్పోతున్నా, మైనారిటీ మహిళలు అఘాయిత్యాలకు గురవుతున్నా మోదీ ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తోందని ప్రశ్నించారు. జీవమణి, అంబ్రోస్, రవి డానియేల్, రఘు రాఫాయెల్, లాంజరస్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి చేయూత

ఏర్పేడు: మండలంలోని మునగలపాలెం అరుంధతీవాడలో మృతురాలు కమలమ్మ కుటుంబానికి శనివారం వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి నగదును అందించి చేయూత నిచ్చారు. కమలమ్మ(59) అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి సూచనల మేరకు కిషోర్‌రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి దహన సంస్కారాలకుగాను రూ.10 వేలు అందించారు.

జగనన్న సురక్షతో చేరువైన సేవలు





వరదయ్యపాళెం: సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం, శ్రీకాళహస్తి : ధ్రువపత్రాలు అందజేస్తున్న ఆకర్ష్‌రెడ్డి, మధురెడ్డి

వరదయ్యపాళెం: వివిధ సాంకేతిక కారణాలతో అర్హత ఉన్నా పథకాలు అందని వారికి జగనన్న సురక్ష కార్యక్రమం వరంగా మారిందని, ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరువయ్యాయని ఎమ్మెల్యే ఆదిమూలం తెలిపారు. శనివారం మండలంలోని కడూరు సచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 524 మంది దరఖాస్తుదారులకు 11 సేవలకు సంబంధించి ధ్రువపత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఇందులో నూతనంగా వివాహమైన ఒక జంటకు వైఎస్సార్ కల్యాణమస్తు కింద రూ.లక్ష, కడూరులో వైఎస్సార్ బీమా కింద బాధిత కుటుంబానికి రూ.లక్ష పంపిణీ చేశారు. అలాగే 16 మందికి నూతన రేషన్‌కార్డులు, ఐదుగురు కూలీలకు కౌలుదారు కార్డులు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కడూరు సచివాలయ పరిధిలో అభివృద్ధి, నవరత్నాల సంక్షేమ పథకాలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత రూ.15కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు దామోదరరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దయాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్వర్లు, సింగిల్‌విండో చైర్మన్ హరిబాబురెడ్డి, జేసీఎస్ కన్వీనర్ చిన్న, సేవాదల్ మండల కన్వీనర్ నానిరెడ్డి, సర్పంచులు సుజాత, చంద్రారెడ్డి, గురమ్మ, మునెమ్మ, ఎంపీటీసీ సభ్యుడు నందయ్య, నాయకులు శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో సుబ్రహ్మణ్యరాజు, తహసీల్దారు గౌరీశంకర్‌రావు, ఏవో సుహార్‌లత, ఎస్ఐ నాగార్జున రెడ్డి పాల్గొన్నారు.

ఉచితంగా సర్టిఫికెట్లు

శ్రీకాళహస్తి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న సురక్షలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని, వివిధ రకాల సర్టిఫికెట్లు ఉచితంగా పంపిణీ చేస్తున్నారని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. పట్టణంలోని శ్రీరామ్‌నగర్ కాలనీ సచివాలయ పరిధిలో శనివారం మున్సిపల్ కమిషనర్ బాలాజీనాయక్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే తనయుడు బియ్యపు ఆకర్ష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మధురెడ్డి, మున్నా, మల్లికార్జున్‌గౌడ్, దామోదర్, పురపాలక సంఘ కమిషనర్ బాలాజీనాయక్, నాయకులు పసల కృష్ణయ్య, హేమంత్, కార్తీక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు. దరఖాస్తుదారులకు ధ్రువత్రాలను అందజేశారు. శ్రీకాళహస్తి మండలం కలవగుంటలో కూడా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు చెంచయ్యనాయుడు, గద్దం మునిరాజా, వెంకటరత్నం యాదవ్, నాగేశ్వరరావునాయుడు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

తొట్టంబేడు(శ్రీకాళహస్తి): మండలంలో జగనన్న సురక్షతో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తొట్టంబేడు మండల ఎంపీడీవో సురేష్‌బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని చియ్యవరం, కాసారం సచివాలయాల పరిధిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం కింద సర్టిఫికెట్లు ఉచితంగా అందచేయడం, అర్హులుగా ఉండి పథకాలు అందని వారికి లబ్ధి చేకూర్చడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. చియ్యవరంలో 510, కాసారంలో 602 సర్టిఫికెట్లు అందజేశారు. మండలాధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, వలంటీర్లు పాల్గొన్నారు.

బుచ్చినాయుకండ్రిగలో..

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కుక్కంబారం గ్రామంలో శనివారం జగనన్న సురక్ష క్యాంపు జరిగింది. వైఎస్సార్‌సీపీ కన్వీనర్ అరణివిద్యానాథరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సర్టిఫికెట్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం కింద 11 రకాల సేవలు ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఎఎంసీ చైర్మన్ ఉగ్గుమూడిసంధ్య, ఎంపీడీఓ నరసింహారావు, డీటీ శివయ్య, సర్పంచ్ ఢిల్లీబాబు, నాయకులు ఉగ్గుమూడి గురునాథం, సుబ్రమణ్యం, మునిరాజా, గోపి, బాలశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాళహస్తి: కలువగుంటలో...



తొట్టంబేడు: చియ్యవరంలో



కేవీబీపురం: రాజులకండ్రిగలో..

సత్వర పరిష్కారం

రేణిగుంట: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా వినతులకు సత్వర పరిష్కారం లభిస్తుందని ఎంపీడీవో హరిబాబు అన్నారు. రేణిగుంట సచివాలయం-2లో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ నగేషం ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిష్కరించారు. 11రకాల ధ్రువపత్రాలను అందజేశారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నారాయణవనంలో..

నారాయణవనం: నారాయణవనం-3 సచివాలయ పరిధిలో శనివారం జగనన్న సురక్ష శిబిరం జరిగింది. ముఖ్య అతిథిగా ఎంపీపీ దివాకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, సేవలను అర్హత ఉండి పొందలేని వారి కోసమే ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహిస్తోందని తెలిపారు. అనంతరం దరఖాస్తుదారులకు ధ్రువపత్రాలను అందజేశారు. మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు సుదర్శనరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సొరకాయలు, జేసీఎస్ కన్వీనర్ కోనేటి బాబు, నాయకులు ఏకాంబరం, అన్నాదొరై, గురుస్వామి, సొరకాయలు, ఎంపీడీవో గుణశేఖర్, తహసీల్దార్ ప్రమీల, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, మండల స్థాయి అధికారులు, పాల్గొన్నారు.



బుచ్చినాయుడుకండ్రిగ: కుక్కంబాకంలో..



రేణిగుంటలో..



నారాయణవనం : సర్టిఫికెట్ల పంపిణీ



పిచ్చాటూరు: సర్టిఫికెట్లు పొందిన వారితో ప్రజాప్రతినిధులు

1,800 మందికి సర్టిఫికెట్లు

కేవీబీపురం: మండలంలోని కళత్తూరు, రాజులకండ్రిగ సచివాలయ పరిధిలోని గ్రామాల్లో ఎంపీడీవో రామచంద్ర అధ్యక్షతన శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గవర్ల కృష్ణయ్య పాల్గొన్ని దరఖాస్తుదారులకు సర్టిఫికెట్లను అందజేశారు. వైస్ ఎంపీపీలు సరస్వతి, శ్రీనివాసయాదవ్, ముఖ్యనేతలు నందకుమార్, లాలుబాబుయాదవ్, దశరథరామిరెడ్డి, రమణ, గోవర్ధన్‌రెడ్డి, పట్టాభిరెడ్డి, లోకనాథరెడ్డి, రమేష్, దేవిడ్, తహసీల్దారు శ్రీదేవి పాల్గొన్నారు.

పిచ్చాటూరు మండలంలో..

పిచ్చాటూరు: మండలంలోని ఎస్ఎస్‌బీ పేట సచివాలయ పరిధిలో శనివారం జగనన్న సురక్ష శిబిరం జరిగింది. జెడ్పీటీసీ సభ్యురాలు విష్ణుప్రియ 592 సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఎంపీడీఓ శ్రీనివాసులు, తహసీల్దారు మధుసూధన్ రావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ పాలపద్మనాభం, సర్పంచ్‌లు సుమతి, అన్నాదొరై, సచివాలయ మండల కన్వీనర్ తొప్పయ్య, నాయకులు పాల్గొన్నారు.

నాగలాపురం మండలంలో..

నాగలాపురం మండలం వేంబాక్కం సచివాలయ పరిధిలో శనివారం జరిగిన జగనన్న సురక్ష శిబిరంలో 858 సర్టిఫికెట్లు పంపిణీ చేసినట్లు తహసీల్దారు ప్రసన్నకుమార్ తెలిపారు. జగనన్న సురక్ష కార్య క్రమానికి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. సింగిల్ విండో చైర్మన్ అపరంజిరాజు, రైతు సలహా మండలి చైర్మన్ చిన్నదొరై, సచివాలయ మండల కన్వీనర్ మోహన్ మొదలి, సర్పంచ్‌లు ఏలుమలై, తెన్నరసు, ఎంపీటీసీ సభ్యుడు రాజా, వైఎస్సార్ టీయూసీ నియోజకవర్గ చైర్మన్ ఎస్ఎం సురేష్, నాయకులు పాల్గొన్నారు.